

## కవితకు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుంది..

- అంజన్న సాక్షిగా అబద్ధాలు చెప్తారా..?
- కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్

- వివరాలు 3లో..



## జ్యోతిబా పూలేకు భారతరత్న ఇవ్వాలి

- దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్

- వివరాలు 4లో..

TELANGANA CAPITAL సంపుటి 01 | సంచిక 04

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

కాంప్లిమెంటరీ కాపీ | కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల | శుక్రవారం 12 ఏప్రిల్ 2024 | పేజీలు 5



# సీనియర్స్.. ఎటు పాయె? 2

## కమలం పార్టీలో గ్రూపుల కల్లోలం
## సంజయ్ గెలుపుపై ప్రభావం

- టికెట్ ఆశించి భంగపడిన సుగుణాకర్
- బండికి టికెట్ వద్దంటూ అడ్డుపడ్డ మురళీధర్
- సిట్టింగుకే టికెట్ ఇవ్వడంపై వారంతా అలక
- అన్ని నియోజకవర్గాల్లోనూ పార్టీకి వ్యతిరేక పవనాలు
- పోల్ మేనేజ్‌మెంట్ సైతం పెద్ద మైనస్

(తెలంగాణ క్యాపిటల్ బ్యూరో, కరీంనగర్)

కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ బలం తగ్గుతోందా..? బండి సంజయ్ గెలుపు అంత ఈజీగా లేదా..? గ్రూపుల తగాదాలు ఆ పార్టీని రోజురోజుకూ కుంగదీస్తున్నాయా..? సీనియర్ల అలకతో పార్టీ ప్రతిష్ట మసకబారుతోందా..? అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. బండి సంజయ్ అభ్యర్థిత్వాన్ని ముందు నుంచి వ్యతిరేకిస్తూ వస్తున్న సీనియర్లంతా ఇప్పుడు ఎక్కడా కనిపించడం లేదు. మరికొద్ది రోజుల్లో నోటిఫికేషన్ వెలువడి.. నామినేషన్ల ఘట్టం ప్రారంభం కాబోతోంది. అయినా.. కూడా ఈ సీనియర్లంతా ఎక్కడ ఉన్నారో మచ్చుకైనా తెలియ రావడం లేదు. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమి పాలు కాగా.. ఎంపీ ఎన్నికల్లో పార్టీ గెలుపు అంత ఈజీగా లేదనే అభిప్రాయం వెల్లడవుతోంది. మరోవైపు.. సంజయ్‌కి సపోర్టు చేయొద్దంటూ ఎవరికి వారుగా ప్రైవేటుగా సమావేశాలు నిర్వహిస్తున్నట్లుగానూ ప్రచారం జరుగుతోంది. ఈ పరిణామం కాస్త పార్టీ శ్రేణుల్లో ఆందోళన కలిగిస్తోంది.

### సిరిసిల్లలో స్థానికత దెబ్బ

గత అసెంబ్లీ ఎన్నికల్లో సిరిసిల్లలో స్థానిక నేత, పద్మశాలి నాయకుడు శ్రీనివాస్‌ను కాదని అక్కడ రాణిరుద్రమకు టికెట్ కేటాయించారు. దాంతో అక్కడి లోకల్ సీనియర్ నాయకులు కోపంగా ఉండటం, వేములవాడలో ప్రతాప రామకృష్ణ, ఎర్రం మహేష్, తుల ఉమకి టికెట్ కేటాయించకపోవడం సైతం పార్టీకి మైనస్ అయింది. చివరి నిమిషంలో చెన్నమనేని వికాస్‌కు టికెట్ ఇవ్వడంతో తుల ఉమ పార్టీ మారారు. అటు హుస్నాబాద్‌లోనూ జేఎస్ఆర్‌ను కాదని బొమ్మ శ్రీరామ్ చక్రవర్తికి టికెట్ ఇచ్చారు. మానకొండూరులో పార్టీ సీనియర్ నాయకుడు గడ్డం నాగరాజు, తెలంగాణ ఉద్యమకారుడు కళాకారుడు దరువు ఎల్లన్నను కాదని ఆరెపల్లి మోహన్‌కు టికెట్ ఇవ్వడంతో గడ్డం నాగరాజు, దరువు ఎల్లన్న బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లారు. ఆరెపల్లి మోహన్ కాంగ్రెస్ గూటికి చేరారు. దీంతో మానకొండూరులో బీజేపీ అనాథగా మారింది. హుజూరాబాద్‌లో ఈటల రాజేందర్ అనుచరులు సంజయ్‌కి మద్దతు ఇస్తారనే నమ్మకం లేదు. ఇలా కరీంనగర్, చొప్పదండి తప్పితే ఇతర నియోజకవర్గాల్లో సంజయ్ ప్రభావం ఉండకపోవచ్చని తెలుస్తోంది.

## రంజాన్ ప్రార్థనలు



రంజాన్ పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయమే ఈద్గాలకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత గురువు సందేశాలను బోధించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు ఈద్గాలకు చేరుకొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

POLITICAL SPECIAL

# సీనియర్స్ ఎటు పాయె?

**కమలం పార్టీలో గ్రూపుల కల్లోలం  సంజయ్ గెలుపుపై ప్రభావం  టికెట్ ఆశించి భంగపడిన సుగుణాకర్**

**బండికి టికెట్ వద్దంటూ అడ్డుపడ్డ మురళీధర్  సిట్టింగుకే టికెట్ ఇవ్వడంపై వారంతా అలక  అన్ని నియోజకవర్గాల్లోనూ పార్టీకి వ్యతిరేక పవనాలు**

**గ్రామస్థాయిలో పోల్ మేనేజ్‌మెంట్ సైతం పెద్ద మైనస్**

(తెలంగాణ క్యాపిటల్ బ్యూరో, కరీంనగర్)

కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ బలం తగ్గుతోందా..? బండి సంజయ్ గెలుపు అంత ఈజీగా లేదా..? గ్రూపుల తగాదాలు ఆ పార్టీని రోజురోజుకూ కుంగదీస్తున్నాయా..? సీనియర్ల అలకతో పార్టీ ప్రతిష్ట మసకబారుతోందా..? అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. బండి సంజయ్ అభ్యర్థిత్వాన్ని ముందు నుంచి వ్యతిరేకిస్తూ వస్తున్న సీనియర్లంతా ఇప్పుడు ఎక్కడా కనిపించడం లేదు. మరికొద్ది రోజుల్లో నోటిఫికేషన్ వెలువడి.. నామినేషన్ల ఘట్టం ప్రారంభం కాబోతోంది. అయినా.. కూడా ఈ సీనియర్లంతా ఎక్కడ ఉన్నారో మచ్చుకైనా తెలియ రావడం లేదు. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమి పాలు కాగా.. ఎంపీ ఎన్నికల్లో పార్టీ గెలుపు అంత ఈజీగా లేదనే అభిప్రాయం వెల్లడవుతోంది. మరోవైపు.. సంజయ్‌కి సపోర్టు చేయొద్దంటూ ఎవరికి వారుగా ప్రైవేటుగా సమావేశాలు నిర్వహిస్తున్నట్లుగానూ ప్రచారం జరుగుతోంది. ఈ పరిణామం కాస్త పార్టీ శ్రేణుల్లో ఆందోళన కలిగిస్తోంది.

## అన్నింటా ఒక్కడే..

బీజేపీ అధిష్టానం మరోసారి సిట్టింగ్ ఎంపీ అయిన బండి సంజయ్ కుమార్‌కే టికెట్ కేటాయించింది. దాంతో సంజయ్ ఒక్కరే షెడ్యూల్ రాకముందు నుంచే పోరా డుతున్నారు. ప్రచారంలో ఆయన ఒక్కరే కనిపిస్తున్నారు. ఇతర జిల్లాల నేతలు తప్పి తే.. పార్లమెంట్ పరిధిలోని సీనియర్ లీడర్లు ఎవరూ ఆయన వెంట నడవడం లేదు. ఎన్ని కల షెడ్యూల్ రాకముందు బండి సంజయ్ పార్లమెంట్ నియోజకవర్గం మొత్తంగా ప్రజాహిత యాత్ర నిర్వహించారు. ఊరూరా తిరుగుతూ తన హయాంలో చేసిన అభివృద్ధి ని వివరిస్తూ వచ్చారు. గ్రామాలకు కేంద్రం కేటాయించిన నిధులను వెల్లడిస్తూ వచ్చారు. అయితే.. అన్ని రోజులపాటు నిర్వహించిన యాత్రలో లోకల్ లీడర్లు మాత్రం ఎక్కడా కానరాలేదు. పొరుగు జిల్లాల నేతలే సంజ య్ వెంట నడిచారు. దాంతో ఆ పార్టీలో నెలకొన్న గ్రూపులు మరోసారి వెలుగుచూ సినట్లయింది. ఇక షెడ్యూల్ వచ్చినప్పటి నుంచి సంజయ్ అటు కార్నర్ మీటింగులు, మార్నింగ్ వాక్‌లు నిర్వహిస్తూ వస్తున్నారు. వాటిల్లోనూ పార్లమెంట్ పరిధిలోని లీడర్లు





కనిపించలేదు. మొదటి నుంచి సంజయే అన్నీ తానై ముందుకు సాగుతున్నారు.

## పార్టీని పట్టించుకోని సీనియర్లు

కరీంనగర్ ఎంపీ టికెట్ కోసం ఈ సారి పోటీ కనిపించింది. ప్రధానంగా ఈ టికెట్ కోసం కిసాన్ మోర్చా జాతీయ అధ్యక్షుడు సుగుణాకర్ రావు అధిష్టానాన్ని పట్టుబట్టారు. తనకే టికెట్ కేటాయించాలంటూ మొర పెట్టుకున్నారు. అందుకు.. సీనియర్లతో మీటింగులో పెట్టి.. వారి మద్దతు కూడగట్టారు. గుజ్జుల రామకృష్ణారెడ్డి తదితర నేతలతో ఆయన సమావేశమయ్యారు. అప్పట్లో ఆ సమావేశం కాస్త పార్టీలో బాగానే చర్చకు దారితీసింది. అధిష్టానం వరకు సైతం వెళ్లింది. ఇక.. మరో జాతీయ నాయకుడైన మురళీధర్ రావు సైతం బండి సంజయ్ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించారు. జాతీయ స్థాయిలో సంజయ్‌కు టికెట్ ఇవ్వొద్దంటూ ప్రయత్నం చేశారు. బండికి కాకుండా టికెట్ ఎవరికిచ్చినా గెలిపించుకుంటామంటూ అధిష్టానానికి చెప్పుకొచ్చారు. అయితే.. అధిష్టానం వాటిని పట్టించుకోకుండా సంజయ్‌కే టికెట్ కేటాయించింది. దాంతో ఇప్పుడు ఆ సీనియర్ నేతలంతా అలకబూనారు. అందుకే.. సంజయ్‌తోపాటు వారు ప్రచారంలో పాల్గొనడం లేదని తెలుస్తోంది.

## దేవుళ్ల పేరు చెప్పుకోవడంపై విమర్శలు

బండి సంజయ్ శ్రీరాముడి ఫొటో పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని.. దమ్ముంటే రాముడు, మోడీ ఫొటో లేకుండా ప్రజల్లోకి వచ్చి ఓట్లు అడగాలంటూ మంత్రి పొన్నం ప్రభాకర్, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్‌తోపాటు చాలా వరకు నేతలు సవాల్ విసురుతున్నారు. ఎంపీ అయి ఉండి.. పార్లమెంట్ నియోజకవర్గంలో ఉన్న రెండు ముఖ్యమైన ఆలయాలు వేములవాడ, కొండగట్టుకు ఒక్క రూపాయి అయినా తీసుకువచ్చారా అని నిలదీస్తున్నారు. దేవుడి పేరు చెప్పుకొని ఓట్లు అడిగే ఎంపీ.. ఇక్కడి దేవుళ్లను ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నిస్తున్నారు. ముందు ఇక్కడి ఆలయాలకు నిధులు తీసుకొచ్చి.. అయోధ్య రాముడి పేరు వాడుకోవాలని నిలదీస్తున్నారు. ఐదేళ్లలో సంజయ్ పార్లమెంట్ నియోజకవర్గానికి 5పైసలు కూడా తీసుకురాలేదంటూ పెద్ద ఎత్తున ప్రచారం సాగిస్తున్నాయి. అయితే.. అటు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన ముఖ్యనేతలంతా ఏకధాటిగా విమర్శలు చేస్తుంటే.. బీజేపీలో మాత్రం వాటన్నింటికీ ఒక్క సంజయ్ మాత్రమే కౌంటర్ ఇవ్వాల్సిన పరిస్థితి ఉంది. వారి విమర్శలను తిప్పికొట్టేందుకు మరో సీనియర్ నాయకుడే లేకుండా పోయారు. దాంతో ఆ రెండు పార్టీల ఆరోపణలను ప్రజలు నిజమని నమ్మే ప్రమాదమూ లేకపోలేదు. అదే జరిగితే.. సంజయ్ గెలుపు సైతం ప్రశ్నార్థకమే అని చెప్పాలి.

## సిరిసిల్లలో స్థానికత దెబ్బ

గత అసెంబ్లీ ఎన్నికల్లో సిరిసిల్లలో స్థానిక నేత, పద్మశాలి నాయకుడు శ్రీనివాస్‌ను కాదని అక్కడ రాణిరుద్రమకు టికెట్ కేటాయించారు. దాంతో అక్కడి లోకల్ సీనియర్ నాయకులు కోపంగా ఉండటం, వేములవాడలో ప్రతాప రామకృష్ణ, ఎర్రం మహేష్, తుల ఉమకి టికెట్ కేటాయించకపోవడం సైతం పార్టీకి మైనస్ అయింది. చివరి నిమిషంలో చెన్నమనేని వికాస్‌కు టికెట్ ఇవ్వడంతో తుల ఉమ పార్టీ మారారు. అటు హుస్నాబాద్‌లోనూ జేఎస్ఆర్‌ను కాదని బొమ్మ శ్రీరామ్ చక్రవర్తికి టికెట్ ఇచ్చారు. మానకొండూరులో పార్టీ సీనియర్ నాయకుడు గడ్డం నాగరాజు, తెలంగాణ ఉద్యమకారుడు కళాకారుడు దరువు ఎల్లన్నను కాదని ఆరెపల్లి మోహన్‌కు టికెట్ ఇవ్వడంతో గడ్డం నాగరాజు, దరువు ఎల్లన్న బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లారు.



ఆరెపల్లి మోహన్ కాంగ్రెస్ గూటికి చేరారు. దీంతో మానకొండూరులో బీజేపీ అనాథగా మారింది. హుజూరాబాద్‌లో ఈటల రాజేందర్ అనుచరులు సంజయ్‌కి మద్దతు ఇస్తారనే నమ్మకం లేదు. ఇలా కరీంనగర్, చొప్పదండి తప్పితే ఇతర నియోజకవర్గాల్లో సంజయ్ ప్రభావం ఉండకపోవచ్చని తెలుస్తోంది.

## పోల్ మేనేజ్‌మెంట్ నిల్..

మరోవైపు.. సంజయ్ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి పోల్ మేనేజ్‌మెంట్ కూడా కారణమని తెలుస్తోంది. గత పార్లమెంట్ ఎన్నికల వేళ యూత్ అంతా ఏకమై సంజయ్‌కి సపోర్టు చేశారు. గ్రామస్థాయిలో వారంతా ముందుండి ఎన్నికలను నడిపించారు. దాంతో సంజయ్ సునాయసంగా గెలుపొందగలిగారు. అయితే.. ఇప్పుడు పరిస్థితులు భిన్నంగా తయారయ్యాయి. అప్పటి సింపథి ఇప్పుడు యూత్‌లో కనిపించడం లేదు. దాంతో గ్రామస్థాయిలో పోల్ మేనేజ్‌మెంట్ కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. అంతేకాదు.. గత అసెంబ్లీ ఎన్నికల్లో పోల్ మేనేజ్‌మెంట్ లేకపోవడమే ఓటమికి కారణమైందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.



TELANGANA CAPITAL
తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
www.telanganacapitalnews.com



## ఉచిత విద్య, వైద్యం అందించాలి

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ టౌన్:** ప్రభుత్వాలు విద్య, వైద్యాన్ని ప్రజలకు ఉచితంగా అందించాలని కరీంనగర్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి చేరాల మానస రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని ప్రెస్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలలో అందిస్తున్న పథకాలను తెలంగాణలో కనీసం పరిచయం కూడా చేయకపోవడం బాధాకరమన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టులు తాను సందర్శించానని ఆ ప్రాజెక్టు లోపల ఇష్టంగా ఉందని ఆనాడే తాను గుర్తించినట్లు తెలిపారు స్వతహాగా తాను సివిల్ ఇంజనీర్ అయినందున ఈ లోపాలను గుర్తించాలని చెప్పారు. అప్పుడు తన మాటను ఎవరు పట్టించుకోలేదని ప్రస్తుతం ఆ లోపాల కారణంగానే ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలిపివేశారని అన్నారు. లోపభూయిష్టంగా ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి ప్రజాధనం దుర్వినియోగం చేశారని దుయ్యబట్టారు. తాను ప్రాజెక్టు ముంపు బాధితులను కలిశానని, ఏ ఒక్క ఎంపీ అభ్యర్థి కూడా తమ సమస్యలు పట్టించుకోని పాపాన పోలేదన్నారు. ప్రస్తుత ఎంపీ సైతం తమను పట్టించుకోలేదని చెప్పినట్లు అన్నారు. రాజకీయాలు కుల మతాలతో ముడిపెట్టారని ఇది సరైనది కాదన్నారు. ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉంటుందని ఆ దిశగా నాయకులు కృషి చేయాలన్నారు. ఎన్నో ఏళ్లుగా పాలకులు మారుతున్న తమ ఊరి సమస్యలను మాత్రం పట్టించుకున్న నాధుడే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కన్నబోయిన వంశీ కృష్ణ యాదవ్, పలకాల మల్లేశం కరీంనగర్ యాదవ్ సంఘం అధ్యక్షులు, యాదవ్ బండారావు మల్లయ్య చంద్రయ్య, చిలవేణి యూకేష్ యాదవ్, గొల్ల స్వామి ముదిరాజ్, మజ్జి ప్రశాంత్, మజ్జి రాకేష్, పైడిపల్లి శ్రీకాంత్, బొజ్జ రాజు తదితరులు పాల్గొన్నారు.



## అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

**తెలంగాణ క్యాపిటల్, గంగాధర :** కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలు చెప్పి అధికారంలోకి వచ్చిందని.. దొంగ హామీలను ప్రజలందరూ గమనిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చివాత పెడతారని చెప్పారు. కళ్యాణ లక్ష్మికి లక్ష రూపాయల తో పాటు తులం బంగారం ఇస్తారన్నారని, ఆ తులం బంగారం ఏమైందని ప్రశ్నించారు. కెసిఆర్ ప్రభుత్వంలో కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి వందకోట్ల నిధులు కేటాయించారని, ఆ పనులు కూడా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఆరు గ్యారంటీలలో ఏ ఒక్క హామీ కూడా మీరు అమలు చేయలేదన్నారు.

# కవితకు పట్టిన గతే కాంగ్రెస్‌కు..

**అంజన్న సాక్షిగా అబద్ధాలు చెబుతారా?**

**6 గ్యారంటీలు ఎంతమందికి ఇచ్చారో చెప్పే దమ్ముందా?**

**ఒక్క మహిళకైనా నెలనెలా రూ.2500లు ఇస్తున్నారా?**

**ఏ ఒక్క రైతుకైనా వడ్లపై రూ.500 బోనస్, రూ.15 వేల భరోసా సొమ్ము ఇస్తున్నారా?**

**ఏ ఒక్క విద్యార్థికైనా రూ.5 లక్షల భరోసా కార్డు ఇచ్చారా?**

**పొన్నం కరీంనగర్ నుండి హుస్నాబాద్ ఎందుకు వెళ్లారు?**

**25న నామినేషన్ వేస్తున్నట్లు బండి సంజయ్ వెల్లడి**

**(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్)**

కొండగట్టు అంజన్న సాక్షిగా 6 గ్యారంటీలను అమలు చేశామని కాంగ్రెస్ నేతలు పచ్చి అబద్ధాలాడుతున్నారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. కొండగట్టు అంజన్న చాలా పవర్ ఫుల్ అని, ఆయన సన్నిధిలో అబద్ధాలాడిన, దొంగ హామీలిచ్చిన కేసీఆర్, ఆయన కుమార్తె కవితకు ఏ గతి పట్టిందో కాంగ్రెస్ నేతలకూ అదే గతి పడుతుందని హెచ్చరించారు. 'వంద రోజుల్లో రాష్ట్రంలోని ప్రతీ మహిళకు ప్రతినెలా రూ.2500 ఎంత మందికి ఇచ్చారు? రైతులకు, కౌలు రైతులకు రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఎంత మందికి ఇచ్చారు? వడ్లకు క్వింటాల్ కు రూ.500 చొప్పున ఒక్క రైతుకైనా బోనస్ ఇచ్చారా? ఒక్క కౌలు రైతుకైనా రైతు భరోసా సొమ్ము ఇచ్చారా? ఎంతమంది రైతుల వద్ద తాలు, తేమ, తరుగు లేకుండా వడ్లు కొన్నారు? వృద్ధులు, వితంతవులు, బీడీ కార్మికులకు ఆసరా పెన్షన్ ఒక్కరికైనా 4 వేలు ఇచ్చారా? విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు ఎంతమందికి ఇచ్చారు? రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ ఒక్క రైతుకైనా చేశారా? ఇల్లులేని పేదలందరికీ రూ.5 లక్షల ఆర్థిక సాయం ఎంత మందికి ఇచ్చారు? దమ్మంటే సదరు కాంగ్రెస్ నేత నా ప్రశ్నలకు సమాధానం చెప్పాలి' అని సవాల్ విసిరారు. కరీంనగర్



పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మండలాధ్యక్షులు, మండల ఇన్‌చార్జీలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంజయ్ తోపాటు కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, ప్రతాప రామక్రిష్ణ, రాష్ట్ర కార్యదర్శి బొమ్మ జయశ్రీ, జిల్లా ఇన్‌చార్జి మీసాల చంద్రయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమాదేవి, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు, రాష్ట్ర నాయకులు చెన్నమనేని వికాస్ రావు, బొమ్మ శ్రీరాం తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ.. ఈనెల 21న వేలాది మందితో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ కార్యకర్తలంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్‌పై మండిపడ్డారు. బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ 3 లక్షల మెజారిటీతో గెలుస్తున్నట్లుగా ప్రచారం చేసుకుంటున్నరని, పైగా బీఆర్ఎస్ అభ్యర్థి మంచోడేనట కానీ, ఆ పార్టీ మంచిది కాదని కొత్త ప్రచారానికి తెరలేపారని విమర్శించారు. ముఖ్యమంత్రిని కేసీఆర్ కుక్కల కొడక, గాడిద, ముండా కొడకా అని తిడితే ఇక్కడి కాంగ్రెస్ నేత స్పందించరని.. ఏదో నామమాత్రంగా కౌంటర్ ఇస్తడని.. కానీ తాను కాంగ్రెస్ విధానాలు, హామీలపై ప్రశ్నిస్తే అడ్డగోలుగా తిట్టడమే పనిగా పెట్టుకున్నడని అన్నారు. కరీంనగర్ ప్రజలకు ఆయన చేసిందేమిటని, మంచి చేస్తే కరీంనగర్ ప్రజలు డిపాజిట్లు రాకుండా ఎందుకు ఓడిస్తారని ప్రశ్నించారు. కరీంనగర్ నుండి హుస్నాబాద్‌కు ఎందుకు పారిపోతరని నిలదీశారు.

# పొన్నం.. అంజన్న స్వామితో జాగ్రత్త!

**నోరు ఉందని మాట్లాడితే పదవి ఊస్ట్ అవుతుంది**

**కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థి కరువైండు..**

**అరు గ్యారంటీలపై శ్వేతపత్రం విడుదల చేయాలి**

**బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ**

**(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ టౌన్)**

మంత్రి పొన్నం ప్రభాకర్ కొండగట్టు అంజన్న మొక్కు తీర్చుకోవడానికి వెళ్లి, పుణ్యక్షేత్రం వద్ద అసత్య వ్యాఖ్యలు చేశారని, ఆయన ఫ్రస్టేషన్‌లో ఉండి రాజకీయ అజ్ఞానిలా మాట్లాడుతున్నారని, నోరు ఉంది కదా అని ఏది పడితే అది మాట్లాడితే కేసీఆర్‌కు పట్టిన గతే పడుతుందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ హెచ్చరించారు. గతంలో కేసీఆర్ ఆంజనేయ స్వామి సాక్షిగా అబద్ధాలు మాట్లాడారని, అందుకే ఆయన ముఖ్యమంత్రి మంత్రి పదవి పోయిందని, మంత్రి పొన్నం పోస్టు కూడా ఊస్ట్ అవుతుందని, కొండగట్టు అంజన్న స్వామితో జాగ్రత్త అని పేర్కొన్నారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. అసలు కాంగ్రెస్ పార్టీకి కరీంనగర్ ఎంపీ అభ్యర్థి కరువైండన్నారు. అందుకే.. మంత్రి ఫ్రస్టేషన్‌లో ఉండి పిచ్చిపట్టినట్లు మాట్లాడుతున్నారన్నారు. ఎంపీ బండి సంజయ్ అభివృద్ధి గురించి మాట్లాడే ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలపై శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. రైతు ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఎంపీ బండి సంజయ్ కుమార్ దాదాపు 12 వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు



చేయించారని, వాటికి సంబంధించిన వివరాలతో ఓ పుస్తకాన్ని ముద్రించి ఇంటింటికి పంపిణీ చేశారని తెలిపారు. మంత్రి పొన్నం ఆ పుస్తకాన్ని చదివితే బండి సంజయ్ చేసిన అభివృద్ధి ఏంటో తెలుస్తుందన్నారు. అక్రమాల్లో, అవినీతిలో కూరుకుపోయిన బీఆర్ఎస్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను, కేటీఆర్‌ను, లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన కవితపై ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. మంత్రి పొన్నంకు, కేటీఆర్‌కు మధ్య బంధం ఉందనే కారణంతోనే మాట్లాడడం లేదని ఆరోపించారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుగ్గిళ్ళపు రమేష్, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, జిల్లా అధికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్ చంద్ర, ఎడమ సత్యనారాయణ రెడ్డి, జానపట్ల స్వామి, రాగి సత్యనారాయణ, బండ రమణారెడ్డి, మామిడి రమేష్, అవదుర్తి శ్రీనివాస్, పోరెడ్డి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

GENERAL NEWS




# పూలే ఆశయ సాధనకు కృషి చేస్తాం

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా పురస్కరించుకొని గురువారం కరీంనగర్ డీసీసీ కార్యాలయంతో పాటు నగరంలోని శాతవాహన యూనివర్సిటీ వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదట కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్‌తో కలిసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం శాతవాహన యూనివర్సిటీ వద్ద జిల్లా, పట్టణ బీసీ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూలే జయంతి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్, నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, మడుపు మోహన్, శ్రావణ్ నాయక్, మల్యాల సుజిత్ కుమార్, పురం రాజేశం, పంజాల స్వామి గౌడ్, గుండాటి శ్రీనివాస్, ముల్కల ప్రవీణ్, జనగామ సతీష్ రావు, దన్నా సింగ్, రామిడి రాజిరెడ్డి, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, వంగల విద్యాసాగర్, గంగుల దిలీప్, మామిడి అనిల్ కుమార్, మంద మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత, బడుగు, బలహీనవర్గాల ధైర్యం జ్యోతిరావు పూలే..

### కరీంనగర్‌లో పూలే విగ్రహానికి నివాళి అర్పించిన సంజయ్



**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ టౌన్:** 'అణచివేతపై తిరుగుబాటుకు కేరాఫ్ అడ్రస్.. దళిత, బడుగు, బలహీనవర్గాల ధైర్యం జ్యోతిరావు పూలే' అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కొనియాడారు. ఏ సమాజమైతే చదువుపరంగా, ఆర్థికంగా ఎదుగుతుందే ఆ సమాజం అభివృద్ధి చెందుతుందని ఆశించి తుది శ్వాస విడిచేదాకా పేదల జీవితాల్లో విజాన జ్యోతులు నింపిన మహనీయుడని అన్నారు. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వంతోపాటు నేటి కాంగ్రెస్ పాలకులు సైతం కాంగ్రెస్ కు తూట్లు పొడుస్తున్నారని ధ్వజమెత్తారు. పూలే జయంతిని పురస్కరించుకుని సంజయ్ గురువారం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమాదేవితో కలిసి కరీంనగర్ లోని శాతవాహన వర్శిటీ సమీపంలోని పూలె విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పూలేను స్మరించుకుంటూ ప్రకటన విడుదల చేశారు. మహిళల చదువు కోసం నిరంతరం పాటుపడ్డారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ పాలనలో పెనం మీద ఉంటే.. కాంగ్రెస్ పాలనలో పొయ్యిలో పడ్డట్లయింది.. అని తెలిపారు. సర్కార్ నిర్లక్ష్యం వల్ల పంటలు ఎండిపోయినా, అకాల వర్షాలతో పంట నష్టపోయినా ఇంతవరకు పరిహారం ఊసే లేదని, ఇగ 6 గ్యారంటీలపై పూర్తిగా చేతులెత్తేసిందని పేర్కొన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు ఆలోచించాలని కోరారు.

## పూలేకు భారతరత్న ఇవ్వాలి

### కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్



**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడి సమాజాన్ని మేల్కొలిపిన మహాత్మ జ్యోతిరావు పూలేకు భారతరత్న అవార్డును ఇవ్వాలని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. కరీంనగర్ కోతిరాంపూర్‌లో జ్యోతిరావు పూలే విగ్రహానికి బీసీ సంఘాల నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ తాను ఎంపీగా ఉన్న సమయంలోనే పార్లమెంటులో జీరో అవర్‌లో జ్యోతిరావు పూలేకు భారతరత్న అవార్డు ఇవ్వాలని అడిగినట్లు తెలిపారు. కరీంనగర్ లోని సర్కస్ గ్రౌండ్ ను మహాత్మ జ్యోతిరావు పూలే గ్రౌండ్ గా నామకరణం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ సునీల్ రావు, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రూప్ సింగ్, మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, కార్పొరేటర్ ఐయిలెందర్ యాదవ్, లింగమూర్తి, ఆది మల్లేశం, రమేష్, సంపత్, కోటేశ్వర్, వేణు, రాజేందర్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు సాంబారి కొమురయ్య, మాదిగ రాజకీయ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గాలిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## వినోద్ కుమార్‌కు మద్దతుగా ప్రచారం

**తెలంగాణ క్యాపిటల్, గంగాధర:** పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో బాగంగా వినోద్ కుమార్ సతీమణి డా.మాధవి ర్యాలపల్లి చర్లపల్లి (ఆర్), కొండయ్యపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. కారు గుర్తుకు ఓటు వేసి బోయినపల్లి వినోద్ కుమార్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ నవీన్ రావు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో వినోద్ కుమార్



కరీంనగర్‌లోని సాలెహ్‌నగర్ ఈద్గా వద్ద రంజాన్ పర్వదినం సందర్భంగా కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్, మేయర్ సునీల్ రావుతో కలిసి రంజాన్ వేడుకలకు హాజరయ్యారు. ముస్లిం సోదరులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.



**మల్యాల మండల ఎస్సీ కాలనీలో నిర్వహించిన పోచమ్మ బోనాల జాతరలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు.**



## పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

### పెద్దపల్లి అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్

**తెలంగాణ క్యాపిటల్, పెద్దపల్లి:** మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే ఆశయ సాధనకు అంతా కృషి చేయాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పూలే జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. మహనీయుల జీవిత చరిత్ర, వారు సాధించిన విజయాలు, మంచి సమాజం ఏర్పాటు కోసం వారు చేసిన కృషి అందరికీ తెలియాలని జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుతామని అన్నారు. బాలికల విద్యపై పూలే దంపతులు చిత్తశుద్ధితో పనిచేశారని, స్త్రీలు విద్యావంతులు కావాలని ఆకాంక్షించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి, జిల్లా అధికారులు, ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు.

TELANGANA CAPITAL
తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
TELANGANA CAPITAL NEWS
www.telanganacapitalnews.com





## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

### గీకురు రవీందర్, జడ్పీ ఫ్లోర్ లీడర్

**తెలంగాణ క్యాపిటల్, చిగురుమామిడి:** రంజాన్ పండుగను పురస్కరించుకొని చిగురుమామిడి మండల కేంద్రంలోని ఆలంగిరి మజీద్ లో జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టారు. రవీందర్‌తోపాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి చిటుమల్ల రవీందర్, డీసీసీ అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత పాల్గొన్నారు. అలాయి బలాయి తీసుకొని ముస్లిం సోదరులకు రంజాన్ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని అన్నారు. ఈ పవిత్రమైన రంజాన్ మాసంలో అల్లాహ్ ప్రజలందరి కష్టాలు తొలగించి శాంతి, సంపద, ఆనందం, ఆరోగ్యం, శ్రేయస్సు ఇవ్వాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో హమీద్, మహమ్మద్ సర్వర్ పాషా, మహమ్మద్ మసియొద్దీన్, ఖాజా ఇంకేషపుద్దీన్, మహమ్మద్ అజ్మత్ పాషా, మహమ్మద్ జమాలుద్దీన్, మహమ్మద్ అలీ మొహిద్దీన్, సయ్యద్ అంకూస్, మహమ్మద్ అంకూస్, మహమ్మద్ ఇర్ఫాన్, మహమ్మద్ ఇర్షాద్, మహమ్మద్ షోయబ్, తాజొద్దీన్, తాజ్ బాబా తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ కోర్ కమిటీ నియామకం

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న ఆదేశాల మేరకు ఎల్కపల్లి కుమార్ ఆధ్వర్యంలో జిల్లా మహిళా కోర్ కమిటీ ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షుడు గజ్జల లక్ష్మణ్, ఉపాధ్యక్షులు అంబాల రాజు, యూత్ అధ్యక్షుడు దీకొండ కుమారస్వామి, సోషల్ మీడియా కన్వీనర్ దీకొండ రాజబాబు ఆధ్వర్యంలో ఈ నియామకం జరిగింది. జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలుగా గుంటుకు జోత్స్నను నియమించారు. అలాగే చిగురుమామిడి మండల అధ్యక్షురాలిగా మోదుగురి విశాలిని నియమించారు.

## పోచమ్మ తల్లి ఆలయ ఆధునీకరణ వేడుకలు



**తెలంగాణ క్యాపిటల్, చిగురుమామిడి:** పోచమ్మ తల్లి ఆశీస్సు లతో ప్రజలంతా సుఖసంతోషాల తో ఉండాలని కోరుతూ గ్రామస్తులు గురువారం పోచమ్మ తల్లికి పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిగురుమామిడి ఎంపీపీ కొత్త వినీత రెడ్డి భక్తులతో కలిసి పోచమ్మ తల్లి ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోచమ్మ గుడికి మరమ్మతులు చేసి మరింత అభివృద్ధి చేయడం అభినందనీయ మన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# డంపు యార్డును పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ టౌన్:** వేసవి కాలం ఎండల తీవ్రతతో నగర శివారులోని డంప్ యార్డులో మంటలు చెలరేగి విపరీతమైన పొగతో కూడిన కాలుష్యం రావడం వల్ల పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు, సమీపంలో ఉన్నటువంటి రాజీవ్ రహదారిలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులపై స్పందించిన రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు పీసీసీ కార్యదర్శి వైద్యులు అంజన్ కుమార్, మాజీ కార్పొరేటర్లు ఆకారపు భాస్కర్ రెడ్డి, మాచర్ల ప్రసాద్, నడిపెల్లి అశోక్ రావు, మల్లికార్జున రాజేందర్, కట్ల సతీష్ డంపు యార్డును సందర్శించారు. మంటలు చెలరేగడంతో కలుగుతున్న ఇబ్బందులను పరిశీలించారు. సమస్య తీవ్రతను మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వారు తెలిపారు. మంత్రి వెంటనే కలెక్టర్ తో ఫోన్‌లో మాట్లాడారని.. సమస్య పరిష్కారం విశ్లేషణ జరిపి వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారని పేర్కొన్నారు. మంటలు విస్తరించకుండా, వస్తున్న పొగ వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ ని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు గంగుల దిలీప్, రేకొండ సందీప్, రోల సతీష్, కొండ హరీష్, కట్కం కృష్ణ, కంకణాల అనిల్ కుమార్, గోపి, అరుణ్ తదితలు పాల్గొన్నారు.

**పెద్దపల్లి పట్టణంలో మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా పూలే విగ్రహానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.**



## పూలే సేవలు చిరస్మరణీయం

### తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ ప్రభుదాస్



**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన పూలే త్యాగాలు, ఆయన సమాజానికి అందించిన సేవలు చిరస్మరణీయమని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ ప్రభుదాస్ అన్నారు. గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని బ్యాంక్ రీజనల్ కార్యాలయంలో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. సమాజంలో సగభాగం ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే, సమాజం అభివృద్ధి చెందదని భావించిన ఆయన దేశంలో మహిళ విద్యకు ఆద్యునిగా నిలిచారని కొనియాడారు. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన, మహిళోద్ధరణకు పూలే నిరంతరం పాటు పడ్డారని తెలిపారు. సమ సమాజ స్థాపన కోసం తన జీవితమంతా పరితపించిన పూలేను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఓబీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ ప్రభు దాస్ తోపాటు, కరీంనగర్ శాఖ చీఫ్ మేనేజర్ బి.సురేష్, ఓబీసీ సంఘం రీజినల్ సెక్రటరీ కొండపల్కల. వేణు మాధవ్, అసిస్టెంట్ రీజినల్ సెక్రటరీ పి.కిరణ్ ప్రశాంత్, లైజన్ ఆఫీసర్ డి.మురళి కృష్ణ , ఎస్.సి, ఎస్.టీ సంఘం అర్గనైజింగ్ సెక్రటరీ కే.రాము, వివిధ శాఖల మేనేజర్లు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన పూలే..

### సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి



**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** స్వతంత్ర భారతానికి వందేళ్ళ ముందే బడుగు బలహీన వర్గాలచే మహాత్ముడిగా జన నీరాజనాలు అందుకున్న గొప్ప సామాజిక కార్యకర్త, మేధావి, కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త జ్యోతిబాపూలే అని సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి అన్నారు. జ్యోతిరావు పూలే 197వ జయంతిని పురస్కరించుకుని గణేష్ నగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ సామాన్యుడిగా మొదలై ఒక సామాజిక ఉద్యమ కెరటం గా ఎదిగిన పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు. సామాజిక కార్యకర్తగా, వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్త పూలే భావి తరాలకు సైతం మార్గదర్శకుడని గుర్తుచేసుకున్నారు. కుల విధానంలో ఆయన బ్రాహ్మణులను విమర్శించడమే కాకుండా సమాజంలో వారి ఆధిపత్యాన్ని వ్యతిరేకించాడని. పూలే స్ఫూర్తితో రానున్న ఎన్నికల్లో దేశంలో మతతత్వ బిజెపిని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, బోనగిరి మహేందర్, బ్రాహ్మణపెల్లి యుగంధర్, బూడిద సదా శివ, నాయకులు న్యాలపట్లరాజు, కనకం నరేష్, వెంకటేష్, రాజు, సందీప్ రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.